


# నవభూమి

జిల్లా అనుబంధం

03 మార్చి ,2025 సోమవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


# నాణ్యత లేని అభివృద్ధి

- మున్సిపల్ అభివృద్ధి పనులకు నాణ్యత లేని ఇసుక వాడకం
- పట్టించుకోని అధికారులు





**కొత్తగూడెం మార్చి 2 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం మునిసిపల్ అభివృద్ధి పనులకు నాణ్యత లేని ఇసుక వినియోగం వల్ల అభివృద్ధి పనుల నాణ్యత ప్రశ్నర్ధాకంగా మారింది. సులువుగా కొత్తగూడెం సమీపంలోని ముర్రేడు వాగులో నుండి ఇసుకను ఎడ్ల బండ్ల పై అక్రమంగా తరలించి ఈ పనుల కోసం సిద్ధం చేస్తున్నారు. ప్రగతి నగర్ లో ఓ కాలువపై పాత కల్వర్ట్ లో లెవెల్లో ఉండటంతో దాన్ని తొలగించి కొత్తది నిర్మిస్తున్నారు. ఇందు కోసం సదరు కాంట్రాక్టర్ ముర్రేడు వాగులో ఇసుకను ఎడ్ల బండ్ల పై తెప్పించారు. ఈ ఇసుకలో మట్టి, రాళ్లు కలిసి ఉన్నాయి. ఈ ఇసుక వాడకం వల్ల నిర్మాణం కూలిపోతే బాధ్యత ఎవరిదని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మంచి ఇసుక వాడే విధంగా చర్యలు తీసుకుంటారని ఆశించవచ్చా?



## ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్‌ను మైనార్టీలు సద్వినియోగం చేసుకోండి

- ఈ నెల 12వ తేదీన ముగుస్తున్న గడువు
- మైనార్టీ జిల్లా అధ్య క్షులు ఎండీ యాకూబ్ పాషా

**పాల్వంచ మార్చి 2 నవభూమి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకాన్ని మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా తెలిపారు. ఆదివారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యాకూబ్ పాషా మాట్లాడుతూఈ ఇంటర్న్‌షిప్ కు ఎన్నికైన యువకులకు స్టైపెండ్ కింద ముందుగా ఆరు వేల రూపాయలు, అనంతరం ప్రతి నెల ఐదు వేల చొప్పున స్టైఫండ్ కేంద్రం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. పదవ తరగతి చదివిన వారికి 24,696, ఇంటర్మీడియట్ 15,412, ఐటీఐ ఉత్తీర్ణులైన వారికి 23,269 పాలిటెక్నిక్ డిప్లొమా వారికి 18,589 డిగ్రీచదివిన వారికి 36,901 మందికి దేశవ్యాప్తంగా అవకాశం కలగనుందని, 21 నుండి 24 ఏండ్ల మధ్య వయస్సు కలిగి సంవత్సర ఆదాయం 8లక్షలు లోపు ఉన్న వారు మాత్రమే ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. దేశంలోని 500 ప్రసిద్ధ కంపెనీలు ఈ ఇంటర్న్‌షిప్ అందించడంలో భాగ స్వాములుగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో రెండవ దశలో 5,357 మందికి ఇంటర్న్ షిప్ కు అవకాశం ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల యువకులు తమ ఆధార్ కార్డ్ లింక్ అయి ఉన్న ఫోన్ నంబరు తో ఈ నెల 12 లోపు తమ వివరాలు  అను వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ఇంటర్న్‌షిప్ పథకమునకు ఎన్నికైన యువకులకు తాము నమోదు చేసుకున్న కంపెనీ, దరఖాస్తుదారుని సొంత జిల్లా లోని తాము నివసిస్తున్న ప్రాంతంలోనే ఒక సంవత్సరం పాటు అవకాశం కల్పిస్తారని అన్నారు. కావున ఈ అవకాశాన్ని మైనారిటీ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర సమాచారం కొరకు 8520860785 కు సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ నాయకులు హుస్సేన్ ఖాన్, సలీమ్, ఆసిఫ్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత రజాక్‌కు మాతృ వియోగం

**కొత్తగూడెం మార్చి 2 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకుడు ఎం.ఏ రజాక్ మాతృమూర్తి హాజిరా (80) ఆదివారం హైదరాబాద్ లో కేర్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి



చెందారు. పట్టణ ప్రముఖులు, నాయకులు ఆమెకు నివాళులర్పించారు. ఆదివారం రాత్రి అంత్యక్రియలు ముగిశాయి ఆమెకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు,

## స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం మార్చి 2 నవభూమి ప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభకు వన్నె తెచ్చిన మాజీ స్పీకర్, స్వర్గీయ నేత దుద్దిళ్ళ శ్రీపాదరావు అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఆదివారం ఐ డి ఓ సి కార్యాలయం లో ఏర్పాటు చేసిన వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్గీయ శ్రీపాద రావు న్యాయవాదిగా ప్రజలకు మంచి సేవలు అందించారని, ఆయన రాజకీయ ప్రస్థానంలో మొదటిగా సర్పంచ్ గా రెండు సార్లు ఎన్నికై తదుపరి మహాదేవపూర్ సమితి అధ్యక్షుడిగా ఎన్నికైయ్యారని చెప్పారు. 1984 ఎన్నికల్లో మొదటి సారి మంథని నుంచి శాసన సభ్యులుగా పోటీ చేసి విజయం సాధించి 3 సార్లు శాసన సభ్యునిగా ఎన్నికైనట్లు తెలిపారు. 1994 లో ఓటమి పాలు అయినప్పటికీ ప్రజల మధ్యనే ఉంటూ ఎన్నో సేవలు అందించడం అలాగే 1999 ఏప్రిల్ 13న మహాదేవపూర్ మండలం అన్నారంకు తన అనుచర వర్గంతో వెళ్లి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలోని అడవుల్లో ఆయన వాహనాన్ని నక్సల్స్ ఆపివేసి, ఆయనతో మాట్లాడాలని చెప్పి లోపలికి తీసుకెళ్లి కరుకు తుపాకీ తూటాలతో విగత జీవున్ని చేశారు. ఆయన మరణించిన... ఇప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు అని కలెక్టర్ అన్నారు. అధికారులు మహనీయుని గురించి కింది స్థాయి సిబ్బందికి కూడా తెలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, డిఎం సివిల్ సప్లైస్ త్రినాధ్ బాబు, మైనింగ్ శాఖ అధికారి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఎస్సై ఖాజా ఆత్మహత్య



**కొత్తగూడెం మార్చి 3 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం త్రీ టౌన్ లో పని చేసి ఇటీవల రిటైర్ అయిన ఎస్సై ఖాజా నసీరుద్దీన్ (62)లక్ష్మీదేవి పల్లి మండలం ఎదురుగడ్డ లోని అద్దె ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణా రెడ్డి కధనం ప్రకారం ఖాజా కుమారుడు ప్రస్తుతం జర్మనీలో ఉంటున్నాడు. అతను జీవితంలో స్థిర పడలేదని ఆవేదనతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. అర్ధరాత్రి దాటాక 1.30 ప్రాంతంలో ఎస్సై ఉరి వేసుకున్న స్థితిలో భార్య గమనించారు. వెంటనే చుట్టు పక్కల వాళ్లకు సమాచారం ఇవ్వడంతో కిందకు దింపి ఇంటి ఎదురుగా ఉన్న ఆర్ ఎంపీ వచ్చి సి పి ఆర్ చేశారు. అప్పటికే ఖాజా మృతి చెందినట్టు నిర్ధారించారు. ఆదివారం లక్ష్మీదేవిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై రమణారెడ్డి కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్ట్ మార్టమ్ చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. రిటైర్మెంట్ సొమ్ము



రావలసి ఉంది. అయితే ఇది కారణం కాదని పోలీసులు చెబుతున్నారు. ఖాజా కు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. అద్దె ఇంట్లో ఆయన భార్య తొమ్మిదేళ్ల మనవడు ఉంటున్నారు. ఖాజా సతీమణిని డీఎస్పీ షేక్ అబ్దుల్ రహ్మాన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్, చుంచుపల్లి సీఐ రాయల వెంకటేశ్వర రావు, త్రీ టౌన్ ఎస్సై పురుషోత్తం, ఎస్సై రమణారెడ్డి పరామర్శించి, ఎస్సై మృతదేహానికి నివాళి అర్పించారు. కుమారుడు వచ్చాక అంత్య క్రియలు జరుగుతాయి.

## భక్తులతో కిటకిటలాడిన పెద్దమ్మ గుడి





**పాల్వంచ టౌన్ మార్చి 2 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) ఆదివారం అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుం డే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్న ప్రశనాలు వాహన పూజలు తలనీలాలు అమ్మవారికి ఒడి బియ్యం చీరలు కనుములు తదితర మొక్కులను చెల్లించుకుని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్ రజనీకుమారి సిబ్బంది పర్యవేక్షించారు.

## ప్రజావాణి రద్దు: కలెక్టర్




**కొత్తగూడెం మార్చి 2 నవభూమి ప్రతినిధి:-** సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ సోమవారం ఉన్నందున జిల్లా అధికార యంత్రాంగం అంతా కౌంటింగ్ ప్రక్రియలో నిమగ్ధమై ఉండటం వలన సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి దరఖాస్తులు ఇవ్వడానికి ఐ డి ఓ సి కార్యాలయానికి రావద్దని సూచించారు.

## డబుల్ రిజిస్ట్రేషన్లతో మోసం చేస్తున్న ముఠాపై కేసు నమోదు

### ఇన్స్‌పెక్టర్ భానుప్రకాశ్

**ఖమ్మం, క్రైం, నవభూమి,మార్చి2:** భూములు లేకపోయినా తప్పుడు రిజిస్ట్రేషన్లు, డబుల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల తో రుణాలు ఇప్పిస్తామంటూ అమాయకులను నమ్మించి మోసం చేస్తున్న ముఠా పై కేసు నమోదు చేసినట్లు ఖమ్మం ఖానాపురం హవేలీ ఇన్స్‌పెక్టర్ భానుప్రకాశ్ తెలిపారు. ఇటీవల నగరంలో భూమి క్రయవిక్రయాలు తగ్గడంతో అక్రమార్జనకు అలవాటు పడిన మాయగాళ్లు ఖరీదైన భూములకు డాక్యుమెంట్లు సృష్టిస్తూ.. తప్పుడు రిజిస్టర్ డాక్యుమెంట్లకు రుణాలు ఇప్పిస్తూ... రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న మధుర నగర్ ప్రాంతానికి చెందిన షేక్.బడే సాహెబ్, చింతకాని మండలం పాతర్లపాడు కు చెందిన కొత్తపల్లి వేంకటేశ్వర్లు తిప్పర్తి అశోక్ కుమార్ (ఆర్ఐ రెవెన్యూ )పై కేసు నమోదు చేసి వీరి వద్ద నుంచి మరిన్ని రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకునట్లు తెలిపారు. కొత్త రకం దందా వ్యవహారంలో మరింత లోతుగా విచారణ సాగుతుందని ఇన్స్‌పెక్టర్ తెలిపారు.

## ఘనంగా శ్రీ విజయ సాయి ధ్యాన మందిర వార్షికోత్సవం

- భారీగా తరలి వచ్చిన భక్తులు
- విశేష పూజలు, అన్న సమారాధన



**సత్తుపల్లి, నవభూమి, మార్చి 2 :** పట్టణ పరిధిలో రాజీవ్ కాలనీలో ఉన్న శ్రీ విజయ సాయి ధ్యాన మందిరం 14వ వార్షికోత్సవ వేడుకలు క్రోధి నామ సంవత్సర ఫాల్గుణ మాస శుక్ల పక్ష తదియ ఆదివారం నాడు ఘనంగా, అంగరంగ వైభవంగా భక్తుల కోలాహలాల మధ్య నిర్వహించారు. కలియుగ దైవం అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, రాజాధిరాజు శ్రీ సచ్చిదానంద స్వరూపులు, సమర్థ సద్గురు శ్రీ షిరిడి సాయినాధుని దివ్య ఆశీస్సులతో స్వర్గీయ మందపాటి సత్యనారాయణ రెడ్డి ట్రస్ట్ ఫౌండర్ గా, చైర్మన్ గా ప్రముఖ ఆలయ సిద్ధాంతి వెల్లటూరి ప్రసాదాచార్యులు పర్యవేక్షణలో రెండు అంతస్తుల మందిరంగా శ్రీ విజయ సాయి ధ్యాన మందిరాన్ని నిర్మించారు. శ్రీ సాయినాధుని విగ్రహ ప్రతిష్ట జరిపి 14 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా అత్యంత వైభవోపేతంగా వార్షికోత్సవ వేడుకలు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు. మందపాటి ఉమామహేశ్వర రెడ్డి, మందపాటి ముత్తారెడ్డి, చల్లగుళ్ళ నరసింహారావు, సూరిశెట్టి పాపారావు, చిలుకూరి హరికృష్ణ రెడ్డిలు గౌరవ సలహాదారులుగా ఉంటూ వీరిశెట్టి సురేష్ బాబు ట్రస్ట్ సెక్రటరీగా, పసుమర్తి కృష్ణారావు ట్రస్ట్ ట్రెజరర్ గా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరిస్తున్నారు. రోజువారీ కార్యక్రమాలను నిర్వర్తించేందుకు ఫస్ట్ ఫౌండర్ చైర్మన్ మందపాటి సత్యనారాయణ రెడ్డి లేని లోటును ఆయన సతీమణి మందపాటి శారద, కుమార్తె చిలుకూరి దీప్తి రెడ్డి పర్యవేక్షణలో ఆలయ పూజారి రామడుగు లుభుధరాచార్యులు నిత్య పూజా కైంకర్యాలు నిర్వహిస్తున్నారు. ఉదయం కాకడ హారతి తో ప్రారంభమైన పూజా కార్యక్రమాలు క్షీరాభిషేకం, పన్నీరాభిషేకం, అలంకరణ, విష్ణు సహస్రనామం తో సాయినాధునికి పూలభిషేకం, భక్తులకు గోత్రనామ పూజలు, తీర్థ ప్రసాద వినియోగం, ఉత్సవ సాయి విగ్రహానికి అన్నాభిషేకం భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మధ్యాహ్నం నారాయణ సేవ, సాయంత్రం సంధ్యా హారతి పల్లకి సేవ లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ధ్యాన మందిరం నిర్మించి 14 సంవత్సరాల పూర్తయినందున ఆలయ మరమ్మత్తులు, ఎలక్ట్రిక్, ప్లంబింగ్, పెయింటింగ్ పనులను దాతల నుండి విరాళాలు సేకరించడం ద్వారా చేయించారు.

## మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలి

- బోర్డు పోరాటానికి రైతాంగం తరలిరావాలి : సీపీఐ(ఎం)

**కారేపల్లి,నవభూమి,మార్చి2 :** మిర్చి పంటకు పురుగు, నల్లి, దోమ సోకి పెట్టుబడి పెరిగి, దిగుబడి తగ్గిందని ఈ దశలో ధర పడిపోవటంతో రైతు నిరాశా నిస్పృహతో కొట్టుమిట్టాడుతున్నాడని సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సీపీఐ(ఎం) బృందం కారేపల్లి మండలంలో మిర్చి పంటలు, కల్లాలను పరిశీలించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) నేత నాగేశ్వరరావు మాట్లాడుతూ మిర్చికి ధర లేక రైతు దివాళ పరిస్థితిలో ఆదుకోవల్సిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. గతేడాది కనీస ధర రూ.25 వేలు ఉండగా నేడు అది మిర్చి రూ.11 వేలకు పడి పోయిందన్నారు. ధర పడిపోవటంతో రైతు ఆత్మస్థైర్యం దెబ్బతినే ప్రమాదం ఉందని వెంటనే ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలో మిర్చి బోర్డు ఎర్పాటు చేయాలని, కనీస ధర రూ.25 వేలకు తగ్గకుండా రైతు నుండిమిర్చిని



ప్రభుత్వం రంగ సంస్థల నుండి ప్రభుత్వం కొనుగోలు చేయించాలన్నారు. మిర్చి ధర రూ.25 వేలు ఇవ్వాలని, మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్‌తో 3వతేదిన జరుగు కలెక్టరేట్ ఎదుట ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కరపటిసీతారాములు, జాటోత్ హరికిషన్, కల్తి రామచంద్రు, నునావత్ వస్రాం, భూక్యా లక్ష్మన్, నునావత్ చంద్రు, భూక్యా రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## కారేపల్లిలో ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహా ప్రతిష్ఠ

- హాజరైన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, ఎమెల్సీ మధుసూధనచారిలు

**కారేపల్లి,నవభూమి,మార్చి02 :** కారేపల్లిలో నూతనంగా నిర్మించిన పోతూలూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహా ప్రతిష్ట ఆదివారం ఘనంగా జరిగింది. ప్రముఖ వేదపండితులు దోనోజు పరిపూర్ణాచార్యులు ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు విగ్రహాలు, ధ్వజస్తంభానికి ప్రత్యేకు పూజలు నిర్వహించారు. ఆలయంలో విఘ్నేశ్వర, వాస్తు పూజ, ఆష్టదిక్పాలకులకు పూజలు చేసి బ్రహ్మామూర్తాన దేవతా విగ్రహాలను, ధ్వజస్తంభాన్ని భక్తులు హర్షాధ్వనుల మధ్య ప్రతిష్ట జరిపారు. అలయం ప్రాంగణంలో శ్రీ అంజనేయస్వామి విగ్రహాన్ని ప్రముఖ వ్యాపారి దుగ్గినేని చంద్రశేఖర్ దంపతులు పూజలు నిర్వహించి అవిష్కరించారు. ఈసందర్బంగా ఆలయ కమిటీ అధ్వర్యంలో అన్నప్రసాదాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు. హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు కారేపల్లిలో జరిగిన పోతులూరి వీరబ్రహ్మంద్రస్వామి విగ్రహా ప్రతిష్టకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, మాజీ శాసన సభ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి లు వేరువేరుగా హాజరై అలయం, యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను ఆలయ కమిటీ ఘనంగా సన్మానించింది. ఈసందర్బంగా ఎమ్మెల్సీ మధుసూధనాచారి మాట్లాడుతూ అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను ఎండగట్టిన సంస్కకర్త పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని కొనియాడాకు. తన శిష్యులుగా కుల, మతాలకు అతీతంగా చేర్చుకోని మనుషులంత ఒకటే అని చాటిచెప్పారన్నారు.



భౌగోళికంగా జరగబోయే సంఘనలు లెక్కలు కట్టి ముందే హెచ్చరించి కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్ర స్వామి అని ఆయన అందరికి స్పూర్తి కర్త అని అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తుమ్మోజు రామమ్మూర్తి, వేములూరి కోటాచారి, అద్దంకి నాగేశ్వరరావు, పోలోజు నర్సయ్య, అబ్బనపురి వెంకటేశ్వర్లు, తాటికొండ వెంకటాచారి, అనంతారపు వెంకటాచారి, వెగ్గళం పుల్లాచారి, కాంగ్రెస్ నాయకులు తలారి చంద్రప్రకాశ్, పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, బానోత్ దేవ్లానాయక్, అడ్డగోడ ఐలయ్య, మేదరి వీరప్రతాప్(టోనీ), పెద్దబోయిన ఉమాశంకర్, మల్లెల నాగేశ్వరరావు, పొలగాని శ్రీనివాస్, కడియాల సుధాకర్, ఇమ్మడి రమాదేవి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## యాకుబ్ జ్యూస్ స్టాల్ ప్రారంభించిన ఎస్సై రమణా రెడ్డి



**కొత్తగూడెం మార్చి 2 నవభూమి ప్రతినిధి:** యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి కొరకు నూతన వ్యాపారాలు ప్రారంభించడం శుభ పరిణామమని లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సంజయ్ నగర్ పరిధిలో గల జాతీయ రహదారిపై విలేకరి యాకుబ్ పాషా (బడే) స్వశక్తితో ఏర్పాటు చేసుకున్న జ్యూస్ స్టాల్‌ను ప్రారంభించి, వ్యాపారం దిన దినాభివృద్ధి సాధించి మంచి లాభాలు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల యూత్ ప్రెసిడెంట్ జాలరపు ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కపల్లి ప్రసాద్, బిల్లా, తాహెర్, సజ్జు, విజయ్, రాజు, మతిన్, ఆదాబ్ హైదరాబాద్ విలేఖరి శ్రీను, మెట్రో రాందాస్, డీసీఎం రమేష్, బొమ్మసాని సర్వేశ్వరరావు, దిల్లు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి చికిత్సకు రూ.20 వేల సాయం

**హనుమాన్ జిమ్, బ్లడ్ ఫౌండేషన్ సేవల అభినందనీయం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**కొత్తగూడెం మార్చి 2 నవభూమి ప్రతినిధి:** రామవరం ఏరియా హనుమాన్ జిమ్, బ్లడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాలుగేళ్ళ పాసికృతిక చికిత్స నిమిత్తం రూ.20వేల నగదును ఆదివారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా చేతులమీదుగా చిన్నారి తండ్రి, ఆటో డ్రైవర్ కళ్యాణ్ పాసికి అందజేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు దాతలు ముందుకురావడం అభినందనీయమని సాబీర్ పాషా అభినందనలు తెలిపారు. ప్రభుత్వం స్పందించి చిన్నారి చికిత్సకోసం, మెరుగైన వైద్యంకోసం సహకరించాలని కోరారు. చిన్నారి పాసి కృతిక త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హనుమాన్ జిమ్ బ్లడ్ ఫౌండేషన్ సభ్యులు దాసు, సుధాకర్, లడ్డు, రాజేష్, సురేష్, దిలీప్ సంపత్, గుత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు

## పక్షుల గమనంపై ఆసక్తి పెంచుకొని వాటిని కాపాడుకోవాలి

**రామకృష్ణాపూర్–నవభూమి:**–విద్యార్థి దశ నుంచే పక్షుల గమనంపై ఆసక్తి పెంచుకొని, వాటిని కాపాడాలని మంచిర్యాల ఫారెస్ట్ డివిజనల్ అధికారి సర్వేశ్వర్ రావు అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని బొక్కలగుట్ట గాంధారి వనంలో రెండో రోజూ బర్డ్స్ ఫెస్టివల్ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. బర్డ్స్ ఫెస్టివల్ జరుగుతున్న సందర్భంగా గాంధారి వనాన్ని సందర్శించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం అటవీశాఖ,వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్, నేచర్ కన్సర్వేషన్ ఫౌండేషన్ ప్రతినిధులు విద్యార్థులకు, ఉపాధ్యాయులకుగాంధారి వనంలో సంచరిస్తున్న వివిధ రకాల పక్షులపై అవగాహన కల్పించారు. వాటి జీవన విధానం, పర్యావరణంలో పక్షుల పాత్రపై వివరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఫారెస్ట్ రేంజ్ అధికారి రత్నాకరరావు, పాల్గొన్నారు.

## సంక్షేమ చట్టాన్ని నీరుగార్చే చర్యలను నిర్మాణ కార్మికులు తిప్పికొట్టాలి

- **రూ.1500 కోట్లు కార్మికుల సంక్షేమానికి కేటాయించాలి**
- **సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**




**కొత్తగూడెం మార్చి 2 నవభూమి ప్రతినిధి:** నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి గాదె లక్ష్మీనారాయణ అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలోని శ్రీ రామ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం నాలుగో మహాసభకు వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని 40 లక్షల మంది, దేశంలో ఎనిమిది కోట్ల మంది నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమాన్ని పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. మూడు దశాబ్దాలపాటు కార్మికులు, కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న నిర్మాణ రంగ సంక్షేమ చట్టంను ప్రభుత్వాలు నిరుగారుస్తున్నాయన్నారు. కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకొని ప్రభుత్వ ఖజానాకు జమ చేస్తున్న కోట్లాది రూపాయల రిజిస్టేషన్ ఫీజును కార్మికుల సంక్షేమం కోసం కాకుండా ఉన్నత వర్గాల సేవలకు దారిమళ్లించడం దారుణమన్నారు. కార్మికులకు అందించే కనీస సహాయమైన వివాహం, ప్రసూతి, మరణానంతరం నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని అన్నారు. సంక్షేమ చట్టం ప్రకారం సహాయానికి కార్మికుల నుంచి అందుతున్న దరఖాస్తులను బుట్టదాఖలు చేస్తున్నారన్నారు. వేలాది మంది కార్మికులు చట్టప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకుంటే గుర్తింపు కార్డులు జారీ చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. సంక్షేమ చట్టం అమలులో, నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కార్మిక శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అప్పుడప్పుడు ప్రభుత్వం అరకొర విడుదల చేస్తున్న నిధులను సైతం కార్మికులకు అందించకుండా ఖాజేస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయన్నారు. గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ కార్మిక సంఘాలను సంక్షే మబోర్డులు సభ్యులుగా తీసుకోవాలన్న నిబంధనను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. సంక్షేమ బోర్డు కొనసాగింపు, ధరలకు అనుగుణంగా వేతనాలు, కూలికోసం, అడ్డాలవద్ద సౌకర్యాలకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్లో రూ.1500కోట్లు సంక్షేమ బోర్డుకు కేటాయించాలని, ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో భవన నిర్మాణ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సురేందర్ రెడ్డి, కోరే కృష్ణ, గుంటి మల్లేష్ అధ్యక్షతన జరిగిన మహాసభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్, నాయకులు వాసిరెడ్డి మురళి, వేల్పుల మల్లికార్జున్, పోగుల కోటేశ్వర్ రావు, సర్వ కృష్ణ, సిల్వేరు నర్సింహా రావు, గడ్డం భాస్కర్, వి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు
# శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు

- **ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వెంకటేష్**
- **కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము**
- **పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్**






**ఇల్లెందు మార్చి 2 నవభూమి ప్రతినిధి:** యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఈసం లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పాలు, పండ్లు, భోజనం, అందించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువజన కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షులు దొడ్డా డానియల్, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, బండి ఆనంద్, ప్రేమ్, మేకల రాజేష్, వీర, సాగర్, చింతా కళ్యాణ్, ప్రమోద్, డేర్ బాయ్స్ యూత్, పట్టణ మండల యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..





## పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేసిన

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంగువ రమేష్



**బూర్గంపాడు మార్చి 2 నవభూమి:** బూర్గంపాడు పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంగువ రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరసోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని అన్నారు. అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని, ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని, సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంటుంది అని అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## శ్రీపాదరావుకు ఘననివాళి

**ఖమ్మం, క్రైం, నవభూమి, మార్చి 2:** ప్రజా సేవకు అంకితమైన స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు సమాజానికి ఆదర్శప్రాయుడని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషన్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ గ్రౌండ్స్ లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపిలు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుండి ఎదిగి రాజకీయ నాయకుడై పదివికే వన్నె తెచ్చిన మహా మేధావి అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో చెదరని ముద్ర వేసుకున్నారని అన్నారు.సమాజ సేవలో భాగంగా నక్సల్స్ ప్రభావిత మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించి ముందుకు కదిలిన శ్రీపాదరావును 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు ఆయనను హత్య చేశారన్నారు. ఆయన ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషన్ డీసీపీ ఏఆర్ కుమారస్వామి, ఆర్ ఐలు అప్పలనాయుడు, శ్రీశైలం, సురేష్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గార్ల పట్టణ అధ్యక్షుడుగా గద్దపాటి



**గార్ల, నవభూమి, మార్చి 2:** ఎమ్మార్పీఎస్ గార్ల పట్టణ అధ్యక్షుడుగా గార్ల జీవంజిపల్లి గ్రామానికి చెందిన గద్దపాటి నరసింహారావు మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జీవంజిపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన ఎమ్మార్పీఎస్ పట్టణ సమావేశంలో నరసింహారావు పాటు ఉపాధ్యక్షుడు గా సిరిపంగి రంజిత్, ప్రధాన కార్యదర్శి గా వడ్డేపల్లి మహేష్, కోశాధికారి గా దుద్దెల పవన్, ప్రచార కార్యదర్శులుగా వంగూరి అజయ్, వల్లపుదాసు చైతన్య, దేశపాక శ్రీ కాంత్, ఆర్గనైజర్ గా దేశపాక సాయి నాథ్, కో ఆర్డినైజర్లుగా తిప్పారపు నాగరాజు, విజయ్, గౌరవ సలహాదారులు గా గిన్నారపు సీతారాములు, జింక రవి, కత్తుల ప్రశాంత్, సలహా దారులుగా మెరుగు క్రాంతి, పెద్ద పంగి హనుమంతరావు, శ్రీ కాంత్ లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ పేరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సుజాత నగర్ పాఠశాల 1975 బ్యాచ్ స్వర్ణోత్సవ సంబరాలు





**కొత్తగూడెం మార్చి 2 నవభూమి ప్రతినిధి:**-సుజాత నగర్ జడ్పీ ఉన్నత పాఠశాల 1975 బ్యాచ్ విద్యార్థులు స్థానిక లేపాక్షి హెూటల్ లో ఆదివారం సమావేశం నిర్వహించి అప్పటి తమ గురువులను ఘనంగా సన్మానించారు. ఖమ్మం నుండి వారిని రెండు కాళ్లలో పిలిపించి, ఘనంగా సన్మానించి వారితోతమ అను బంధాలు నెమరువేసుకొన్నారు. ఈ స్వర్ణోత్సవాల సంబరాలు లేదా అర్ధ సంవత్ వేడుకలు చరిత్రలో ఒక సువర్ణ అద్యాయమని నిర్వాహకులు. విద్యార్థులు మళ్ళు ఒకరిని ఒకరు కౌగిలించుకుని ఆనంద భాష్పాలు రాల్చారు. ఉపాధ్యాయులు హనుమంత చార్యులు కోసిరెడ్డి, కృష్ణమూర్తి, ప్రసాదరెడ్డి, సీతారావమ్మ, ప్రభాకర్ రావు రామారావు, వారి వారి సతీమణులను సన్మానించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొదుమూరి శ్రీనివాసరావు, రిటైర్డ్ హెచ్ ఎం పీవీకే ఉపేందర్ క్రియాశీలక పాత్ర పోషించారు. కే. సురేష్ కుమార్, లక్ష్మ, సత్యనారాయణ, ఉమారాణి, కృపారాణి, జహీరున్నిసా, రమేష్, కృష్ణయ్య కృష్ణార్జున రావు, అబ్దుల్ పాల్గొన్నారు.

## ఎన్కతల గ్రామంలో అంగరంగ వైభవంగా నాభి శిలా ప్రతిష్ఠాపన కార్యక్రమం



**వికారాబాద్ మార్చి02 నవ భూమి జిల్లా ప్రతినిధి:**-వికారాబాద్ జిల్లాలోని ఎన్కతల గ్రామంలో అంగరంగ వైభవంగా నాభి శిలా ప్రతిష్టాపన మహెూత్సవము ఘనంగా నిర్వహించారు మార్చి 1న శాంతి పాఠం ఆవాహిక దేవత పూజ హెూమం మూల మంత్ర హెూమం సహస్ర లింగార్చన ప్రదోష పూజ ఫల పుష్ప షాయాదివాసం తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు మార్చి 2న శాంతి పాఠం అవాహిత దేవత పూజ అది వసంగ హెూమాలు యంత్ర ప్రతిష్ట నాభి శిల ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట బలి హరణ హెూమం మూల మంత్ర హెూమం సహస్ర లింగార్చన శ్రీ శ్రీ శ్రీ మహానంద సరస్వతి స్వామి వారి కరములచే నాభి షీల యంత్ర ప్రతిష్ట జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు గత మూడు రోజులుగా నిత్యాన్నదానం రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు పురోహితులు గ్రామస్తులు అందరి సహకారంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు

## ఎదురెదురుగా రెండు ఆటోల ఢీ: ఒకరు మృతి



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి మార్చి02 (నవభూమి):**-భీమారం మండల కేంద్రంలోని మద్దికంటి - ఆరేపల్లి రెండు గ్రామాల మధ్య రెండు ఆటోలు ఎదురెదురుగా ఢీకొన్నాయి ఈ ప్రమాదంలో చింతం పెంటయ్య (60) అనే వ్యక్తి కాలు తెగి తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలలో ప్రయాణిస్తున్న పలువురు ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి వెంటనే క్షతగాత్రులను 108 లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయాన్ని సందర్శించిన ఆర్యవైశ్య సంఘ సభ్యులు



**చేగుంట మార్చ్ 3 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం ఆర్యవైశ్య సభ్యులు ఆంధ్రప్రదేశ్లోని పెనుగొండ లోని ఆర్యవైశ్యుల కులదైవమైన వాసవి కన్యక పరమేశ్వరి దేవా లయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ఒడిబియ్యం పోశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు మంచిగట్ల శ్రీనివాస్ దంపతులు అయితపరజ్యోతి దంపతులు కొత్త శేఖర్ దంపతులు సుధాకర్ గోలి మహేష్ గోలి గురుమూర్తి వేణు నాగరాజు నాగభూషణం శ్రీశైలం సిద్ధిరాములు గోలి ప్రకాష్ కూన అన్నమయ్య దంపతులతో వడి బియ్యం పోసి వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు

## కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

**మహబూబాబాద్ టౌన్ మార్చి 2, నవభూమి:** కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో మైత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో సీనియర్ ఫిజిషియన్ డాక్టర్ జి. బాలు నాయక్, ఎం.ఎస్. ఆర్థోపెడిషియన్ డాక్టర్ ఎస్. నాగార్జున రెడ్డి 105 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో షుగర్, బీపీ, కీళ్లు, ఎముకలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా గౌరవ సలహాదారు మైస నాగయ్య మాట్లాడుతూ, మైత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు తమ సమయాన్ని వెచ్చించి, రోగులకు ఉచిత సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ఈ శిబిరం విజయవంతంగా నిర్వహించిన కాళోజి వాకర్స్ అసోసియేషన్కు, మైత్రి హాస్పిటల్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ బాలు నాయక్ మాట్లాడుతూ, కాళోజి వాకర్స్ అసోసియేషన్ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డోలి సత్యనారాయణ, ముఖ్య సలహాదారు మైస శ్రీనివాస్, అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, నరసయ్య పాల్గొన్నారు



# అంగరంగ వైభవంగా కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవాలు

- తెలుగు రాష్ట్రాల నుండి హాజరైన వేలాదిమంది భక్తులు
- భక్తజనంతో కిటకిటలాడిన కరుణగిరి ప్రాంగణం
- ఖమ్మం బైపాస్ రోడ్డులో ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసిన పోలీస్ సిబ్బంది

**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 2:** మండలంలోని నాయుడుపేటలో గల కరుణగిరిలో 'కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవాలు' గత నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా చివరి రోజైన ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రార్థన యోధులు ఫాదర్ బెన్నీ ఉపవాస ప్రార్థన, దివ్య సత్రప్రసాద మహా ఆరాధన కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన కర్నూలు పీఠాధిపతులు బిషప్ శ్రీశ్రీశ్రీ గోరంట్ల జ్యానేష్, ఖమ్మం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ ప్రకాష్ సగిలి, ఖమ్మం పీఠానికి చెందిన పలువురు గురువులు సమిష్టి దివ్య బలి పూజ వేడుకలను నిర్వహించారు. కొరివి థామస్ ఆధ్వర్యంలో ఖమ్మం మేత్రాసన గాయక బృందం, క్రీస్తు జ్యోతి కళాశాల రెడ్డిగూడెం ఆధ్వర్యంలో గీతాలు ఆలపించారు.

**అలరించిన కళా ప్రదర్శనలు**

మహోత్సవాలలో భాగంగా మహిళలు, పురుష కళాకారులకు కోలాట పోటీలు నిర్వహించారు. వారి ప్రదర్శనలు భక్తులను ఎంతో అలరించి మంత్రముగ్ధులను చేశాయి. విజేతలకు ప్రథమ బహుమతిగా 10 వేలు, ద్వితీయ బహుమతిగా ఐదు వేలు, తృతీయ బహుమతిగా 3000 రూపాయలు, అలాగే కన్సోలేషన్ బహుమతులను కూడా అందజేశారు.

**ఆధ్యాత్మిక శోభ**

ఈ మహోత్సవాల సందర్భంగా కరుణగిరి ప్రాంగణంలో ఎక్కడ ఎటు చూసినా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. కరుణగిరి ప్రాంగణంతోపాటు పలు ప్రదేశాలలో ఆకర్షణీయమైన వివిధ చిత్రపటాలు, బైబిల్ సూక్తులు, ప్రార్ధనలు, కీర్తనలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో తెలుగు రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొని తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. భక్తుల రద్దీతో కరుణగిరి ప్రాంగణం కిటకిటలాడటంతో పాటు, ఖమ్మం బైపాస్ రోడ్ లో కరుణగిరి పుణ్యక్షేత్రం ముఖ ద్వారం వద్ద ట్రాఫిక్ జామ్ కావడంతో రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో పోలీస్ సిబ్బంది స్పందించి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు.

**కమిటీల విశేష కృషి**

ఈ ఏడాది నిర్వహించిన కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవాలను విజయవంతం చేసేందుకు నూతన బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ నూతన ఒరవడిని సృష్టించారు. అందుకోసం 32 కమిటీలను ఏర్పాటు చేసి వారికి ప్రత్యేక విధివిధానాలను అప్పగించి మహోత్సవాలు విజయవంతం చేయడంలో కృతకృత్యులయ్యారు. వీరికి వికార్ జనరల్ శౌరీ, ప్రొక్రాటర్ ఐజక్, డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ రాజు, ఛాన్సలర్ జర్నీస్,
సిస్టర్లు, ఫాదర్లు, సంఘ పెద్దలు, ఉపదేశీయులు, వేద అధిపతులు, వివిధ సంస్థల అధిపతులు తోడ్పాటుగా నిలిచారు.

ప్రత్యక్ష ప్రసారాన్ని అందజేసిన హైదరాబాద్ దివ్యవాణి, యావే మరియా ఛానల్, సహకరించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా, మీడియా, హాజరైన పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవాల నిర్వహణ కమిటీ ధన్యవాదాలు తెలియజేసింది.

















## సీపీఎం సానుభూతిపరాలు సత్యవతి మృతి

### నివాళులర్పించిన సీపీఎం నాయకులు



**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 2:** మండలంలోని తల్లంపాడు గ్రామానికి చెందిన సీపీఎం సానుభూతిపరురాలు ఎరబోయిన సత్యవతి (54) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. సత్యవతి మృతదేహాన్ని సీపీఎం సీనియర్ నాయకులు బత్తినేని వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి సందర్శించి సత్యవతి మృతదేహంపై ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పార్టీ ఎల్లప్పుడు వారి కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. మృతురాలికి భర్త వెంకన్న, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. చిన్న కుమారుడు రాము డివైఎఫ్ఐ లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. సత్యవతి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సీపీఎం జిల్లా నాయకులు నండ్ర ప్రసాద్, పొన్నెకంటి సంగయ్య, నందిగామ కృష్ణ, యామిని ఉపేందర్, వట్టి కోట నరేష్, గుడిపోయిన నారాయణ, ఆవునూరు వెంకన్న, నువ్వుల నాగేశ్వరరావు, మల్లయ్య, అరవింద్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్లు పెన్నుల పంపిణీ



**గార్ల, నవభూమి, మార్చి 2:** గార్ల కస్తూరి బా గాంధీ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు ఆదివారం కిసాన్ పరివార్ సంస్థ సిఈఓ వివేక్ పంపిణీ చేశారు. తొలుత గార్ల పోలీస్ స్టేషన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి వివేక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగ సంస్థల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులు క్రమశిక్షణ తో విద్యా ను అభ్యసించి ఉన్నత శ్రేణి ఉత్తీర్ణత సాధించారని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర నాయకులు శాంతి కుమార్, సాయి కుమార్, సూర్య ప్రకాష్, శ్రీ కాంత్, భీమా నాయక్, సోమన్న, యుగంధర్, శ్రీను, రాం సింగ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం ప్రారంభోత్సవ శుభాకాంక్షలు

### రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీామ్ ఖురేషి



**కొత్తగూడెం మార్చి 2 నవభూమి ప్రతినిధి:** రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతవారం వ్యాపార సముదాయాలకు 24 గంటల అనుమతి ఇవ్వడం పట్ల రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీామ్ ఖురేషి, హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ముస్లిం సోదరులు కు నెలరోజుల ఉపవాస దీక్షలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా అనుమతి ఇచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ను కలిసి, భద్రాద్రి జిల్లాలోని మసీదులకు, విద్యుత్, పారిశుద్ధ్యం, మరికొన్ని అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.